కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యుడిగా పోరిక బలరాంనాయక్ విజయం సాధించిన నేపథ్యంలో కాంగ్రెస్ శ్రేణులు మంగళవారం సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వార్డు కౌన్సిలర్ బానోత్ హరిసింగ్ నాయక్, కాంగ్రెస్ నాయకులు బొమ్మరాజు కుమారస్వామి, రాంశెట్టి ఉప్పలయ్య, గుగులోత్ రాములునాయక్, శ్రీనివాస్, దయాకర్, కిషన్, శక్రు, సేవ్య, విట్టు, సురేష్, ఉపేందర్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

దోర్నకల్: మండల కేంద్రంలోని గాంధీ సెంటర్‌లో కాంగ్రెస్ నాయకులు బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు సుమేర్‌చంద్‌జైన్, మాదా శ్రీనివాస్, నానియాదవ్, తారాచంద్, లక్ష్మణ్, ఆర్ వెంకటేశ్వర్లు, ఫరీద్ పాల్గొన్నారు.

కేసముద్రం: కేసముద్రంవిలేజీ, కేసముద్రంస్టేషన్, ఇనుగుర్తి మండల కేంద్రాల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బాణసంచా కాల్చి సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు రావుల మురళీ, గ్రామపార్టీ అధ్యక్షుడు పోలెపల్లి వెంకట్‌రెడ్డి, అయూబ్‌ఖాన్, వసంతరావు, నారాయణరెడ్డి, రాంరెడ్డి, ఎండి.తాజుద్దీన్ పాల్గొన్నారు.

నెల్లికుదురు: ఇనుగుర్తి మండలం చిన్ననాగారంలో, నెల్లికుదురు మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ నాయకులు బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మారెడ్డి, వైస్ ఎంపీపీ వెంకటేష్, బాలాజీనాయక్, బైరు అశోక్ గౌడ్, సతీష్, వెంకటయ్య పాల్గొన్నారు.

తొర్రూరు రూరల్: పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య గెలుపొందడంతో మండలంలోని ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మంగళవారం సంబరాలు జరుపుకున్నారు.

కొత్తగూడ: బలరాంనాయక్ గెలపొందడంతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మండలకేంద్రంలో బాణసంచా కాల్చి సంబురాలు చేసుకున్నారు. కార్యక్రమంలో ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బోడ ఈర్య, నాయకులు పాల్గొన్నారు.

గార్ల: మండలంలో కాంగ్రెస్ శ్రేణులు బాణసంచా కాల్చి, స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకుడు గుండా వెంకట్‌రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి కృష్ణ గౌడ్, శంషాద్‌బేగం, జెడ్పీటీసీ సభ్యురాలు జాటోత్ ఝాన్సీలక్ష్మి, సీపీఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాసరావు, హతీరాం, వెంకన్న, నర్సింహారావు, అర్జున, వెంకటేశ్వర్లు, రామకృష్ణ, మీరాపఠాన్ పాల్గొన్నారు.

గూడూరు: మండల అధ్యక్షుడు చిట్టి వెంకన్న యాదవ్ ఆధ్వర్యంలో ప్రధాన కూడలి బస్టాండ్‌లో బాణసంచా కాల్చి, స్వీట్లు పంచారు. కార్యక్రమంలో నాయకులు బీరం శ్రీపాల్‌రెడ్డి, చంటి స్వామి, రసమల యాకయ్య, కొమ్మాలు పాల్గొన్నారు.

బయ్యారం: బయ్యారంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మూల మధుకర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు ముసలయ్య, తదితరులు పాల్గొన్నారు.

దంతాలపల్లి: బలరాంనాయక్ విజయంపై మండల కేంద్రంతోపాటు గ్రామాలల్లో కాంగ్రెస్ నాయకులు సంబురాలు నిర్వహించారు.


మహబూబాబాద్ రూరల్: సంబురాల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు


బయ్యారం: ఎమ్మెల్యే కోరం కనకయ్య సమక్షంలో సంబురాలు


కేసముద్రం: బాణసంచా కాలుస్తున్న కాంగ్రెస్ నాయకులు


కొత్తగూడ: బాణసంచా కాలుస్తున్న కార్యకర్తలు


గూడూరులో..


దోర్నకల్: సంబురాల్లో పాల్గొన్న నాయకులు


గార్లలో..


తొర్రూరు రూరల్: మాటేడులో..


నెల్లికుదురు: మండల కేంద్రంలో..

40క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం స్వాధీనం

నెల్లికుదురు: అక్రమంగా నిబంధనలకు విరుద్ధంగా నిల్వ చేసి ఉంచిన 80బస్తాల పీడీఎస్ బియ్యంను పోలీసులు పట్టుకున్నారు. ఈ సంఘటన మండలంలోని ఆలేరు గ్రామ పరిధిలోని శ్రీరాజరాజేశ్వరి బిన్ని రైస్ మిల్లులో మంగళవారం చోటుచేసుకుంది. ఎస్సై క్రాంతికిరణ్ తెలిపిన వివరాల ప్రకారం.. నమ్మదగిన సమాచారంతో బిన్ని రైస్ మిల్లులో సోదాలు చేయగా 80బస్తాలు 40క్వింటాళ్ల రేషన్ బియ్యం నిల్వ చేసి ఉంచినట్లు గుర్తించామన్నారు. పంచనామా చేయగా వల్లపు ఎల్లయ్య, మెట్టపల్లి కృష్ణమూర్తి, మేకపోతుల గోవర్ధన్‌రెడ్డి, భూక్య బాష్‌సింగ్, మాలోతు రమేష్, జాటోతు వీరన్న, బానోతు బాష్‌సింగ్‌లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై క్రాంతికిరణ్ వివరించారు.

ఆలయంలో చోరీ.. రూ.50వేల అపహరణ

మరిపెడ రూరల్: పెద్దమ్మతల్లి ఆలయం తాళం పగులగొట్టి దొంగలు హుండీలోని సుమారు రూ.50 వేలు అపహరించకపోయారు. ఈ సంఘటన మండలంలోని వీరారం గ్రామంలోని సోమవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. వీరారం గ్రామశివారులో ముదిరాజ్ కులస్తుల ఆరాధ్యదైవం అయిన పెద్దమ్మ తల్లి ఆలయాన్ని గత ఏడాది దాతల సహకారంతో అన్నిహంగులతో నిర్మించారు. ఈసందర్భంగా ఈనెల 8, 9 తేదీల్లో పెద్దమ్మతల్లి ఆలయ ద్వితీయ వార్షికోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలో ఏడాది నుంచి వివిధ మొక్కల ద్వారా భక్తులు హుండీలో డబ్బులు వేస్తున్నారు. గుర్తు తెలియని వ్యక్తులు ఆలయం తలుపులకు ఉన్న తాళం పగులగొట్టి గర్భగుడిలోని హుండీలో ఉన్న సుమారు రూ.50వేలను అపహరించుకపోయినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఆలయంలో జరిగిన చోరీపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

క్లుప్తంగా

పనులు త్వరగా పూర్తి చేయాలి



గంగారం: అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మంజూరైన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని డీఈఓ రామారావు అన్నారు. మండలంలోని వెంకమ్మగుంపు, గుడిపాడు, బావురుగొండ పాఠశాలలను మంగళవారం ఆయన అకస్మికంగా తనిఖీ చేశారు. పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో నీతి అయోగ్ జిల్లా ప్రత్యేకాధికారి శ్రీనాథ్, ఏఈ శోభన్, ఎంఈఓ శ్రీదేవి, సీఆర్‌పీలు గిరిబాబు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

పాఠ్యపుస్తకాలు ప్రతీ విద్యార్థికి అందాలి

కొత్తగూడ: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే ప్రతీ విద్యార్థికి పాఠ్యపుస్తకాలు అందాలని డీఈఓ రామారావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పాఠ్యపుస్తకాల కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. అన్ని పాఠ్యపుస్తకాలు వచ్చాయా లేదా తెలుసుకున్నారు. తక్కువ ఉన్న వాటిని తిరిగి తెప్పించే ప్రయత్నం చేస్తామని అన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రభుత్వం అన్ని రకాల ఏర్పాట్లు చేస్తుందన్నారు. ఎంఈఓ శ్రీదేవి, సిబ్బంది ఉన్నారు.

ఎన్ఎఫ్ఐడబ్ల్యూ ఆవిర్భావ వేడుకలు

నెహ్రూసెంటర్: అంతరాలు, అసమానతలు లేని సమాజం కోసం పోరాటాలు నిర్వహించాలని జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ) జిల్లా ప్రధాన కార్యదర్శి మామిండ్ల సాంబలక్ష్మీ అన్నారు. సంఘం 70వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాను సంఘ కార్యాలయం వద్ద మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎర్రోజు పద్మ, అలీమా, ముదుసు రాణి, తండా మాధవి, సమ్మక్క, విజయలక్ష్మీ, వినోద, మాలీ పాల్గొన్నారు.

మెడికల్ క్యాంపు

నెహ్రూసెంటర్: పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపులో భాగంగా వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపును మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ కళావతిబాయి మెడికల్ క్యాంపును సందర్శించి అత్యవసర సమయాల్లో ప్రథమ చికిత్స అందించేలా సిద్ధంగా ఉండాలని వైద్య సిబ్బందికి సూచించారు. క్యాంపులో 80 మందికి ప్రథమ చికిత్స అందజేశామని వైద్యాధికారులు తెలిపారు. కార్యక్రమంలో వైద్యాధికారి విజయ్‌కుమార్, డాక్టర్ కిరణ్మయి, హెచ్ఈఓ ఒబిలిశెట్టి రామకృష్ణ, సిస్టర్లు విజయకుమారి, సుమలత, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

మంత్రి పొంగులేటి పూజలు



కురవి: మండల కేంద్రంలోని భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయంలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం ఉదయం కురవికి చేరుకుని ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. స్వామివారిని దర్శించుకున్నారు. డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జాటోత్ రాంచంద్రునాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్ రెడ్డి, రాష్ట్ర పీసీసీ కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు అంబటి వీరభద్రం, నాయకులు పాల్గొన్నారు.

బాలికకు అండగా ఉంటాం

కురవి: అమ్మను కోల్పోయి అనాథగా మారిన బాలిక మానసకు ప్రభుత్వం అండగా ఉంటుందని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జాటోత్ రాంచంద్రునాయక్ అన్నారు. మంగళవారం బాధిత బాలిక వద్దకు వెళ్లి ఆయన పరామర్శించారు. బాలిక బాగోగులను ప్రభుత్వం చూసుకుంటుందని, అధైర్యపడొద్దని సూచించారు. అలాగే తులిస్యాతండాకు చెందిన మూడ్ శ్రీను తల్లి సీతమృతి చెందగా, అతడి ఇంటికి వెళ్లి పరామర్శించారు. నేరడ క్రాస్ రోడ్డు వద్ద ఎరువులు, విత్తనాల దుకాణాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అంబటి వీరభద్రం, సొసైటీ చైర్మన్ గార్లపాటి వెంకటరెడ్డి, నాయకులు మోహన్‌రావు, శ్రీనివాస్, లక్ష్మయ్య, లింగ్యానాయక్ పాల్గొన్నారు.

ప్రసవాల సంఖ్య పెంచాలి

చిన్నగూడూరు: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాల సంఖ్యను పెంచాలని డీఎంహెచ్ఓ కళావతి బాయి అన్నారు. మంగళవారం మండలంలోని ఉగ్గంపల్లి పీహెచ్‌సీని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం గర్భిణులను పరీక్షించి పలు సూచనలు చేశారు. సురక్షిత గర్భస్రావాలు, తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతుల గురించి ఆశకార్యకర్తలకు వివరించారు. పీహెచ్‌సీ వైద్యాధికారి ప్రవీణ్, డీపీహెచ్ఎన్ఓ మంగమ్మ, రాధాకుమారి, స్టాఫ్‌నర్స్ మాధవి, ఎంఎల్‌హెచ్‌పీలు సుమలత, తార పాల్గొన్నారు.

ప్రజాతీర్పు సుపరిపాలనకు సంకేతం

● ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

తొర్రూరు: పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ సుపరిపాలనకు నిదర్శనమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి తెలిపారు. వరంగల్ ఎంపీగా కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య గెలుపొందడాన్ని హర్షిస్తూ మంగళవారం రాత్రి కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డితో కలిసి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సామాజిక మాధ్యమాల్లో కాంగ్రెస్ పాలనపై ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేసినా ప్రజలు కాంగ్రెస్ వైపే నిలిచారన్నారు. ఆరు గ్యారంటీలపై ప్రజలు అంచంచల విశ్వాసం చూపారన్నారు. వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో కడియం కావ్య గెలుపునకు కృషి చేసిన పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోతు హామ్యానాయక్, రాపాక సత్యనారాయణ, నాయకులు తిరుపతిరెడ్డి, ప్రవీణ్‌రావు, సుంచు సంతోష్, అచ్చిరెడ్డి, ముద్దసాని సురేష్, సురేష్‌నాయక్, విక్రమ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి


సమావేశంలో మాట్లాడుతున్న రామయ్య

నెహ్రూసెంటర్: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 60లక్షల మంది కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఐఎఫ్‌టీయూ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి జి.రామయ్య అన్నారు. సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాల్సిన ప్రభుత్వాలు ఆ దిశగా ఆలోచించడం లేదన్నారు. చాలీచాలని వేతనాలతో జీవిస్తున్న కార్మిక కుటుంబాలను ఆదుకోవాల్సిన ఆవశ్యకత ప్రభుత్వాలపై ఉందన్నారు. కనీస వేతనం రూ.26వేలు చెల్లించేలా గెజిట్‌ను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశాడు. అనంతరం కార్మికుల సమస్యలపై పలు తీర్మానాలను సమావేశంలో ఆమోదించింది. ఈ సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొత్తపల్లి రవి, బిల్లకంటి సూర్యం, కె.భాస్కర్ రెడ్డి, కె.సంపత్, శ్రీరాం పుల్లయ్య, ఎండి.మౌలానా, మంగళంపల్లి ప్రసాద్, లచ్చయ్య, చింత నవీన్ పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో గేదెల మృతి


కురవి: విద్యుత్ తీగలకు తగిలి మృత్యువాత పడిన గేదెలు


దంతాలపల్లి: కుమ్మరికుంట్లలో..


గార్ల: రాంపురంలో..

కురవి: జిల్లాలో మంగళవారం జరిగిన వేర్వేరు విద్యుత్ ప్రమాదాల్లో ఏడు గేదెలు మృత్యువాతపడ్డాయి. కురవి మండలంలో కాకి వెంకటరెడ్డికి చెందిన ఒక గేదె, కాట్యాల ఐలయ్యకు చెందిన రెండు గేదెలు, కాట్యాల శ్రీనుకు చెందిన రెండు గేదెలు, కాట్యాల వెంకట్రాములుకు చెందిన ఒక గేదె, కానుగంటి మల్లయ్యకు చెందిన ఒక గేదె మేత కోసం ముత్యాలమ్మ కుంటపై భాగంలోకి వెళ్లాయి. గాలిదుమారంతో విద్యుత్‌స్తంభానికి ఉన్న విద్యుత్ తీగ తెగి కిందపడడంతో మేత కోసం వెళ్లిన గేదెలకు తగిలింది. దీంతో విద్యుత్‌షాక్‌కు గురై అక్కడికక్కడే మృతిచెందాయి. వీటి విలువ సుమారు రూ.3.50లక్షల ఉంటుందని రైతులు ఆవేదనతో తెలిపారు. విషయం తెలుసుకున్న లైన్ ఇన్‌స్పెక్టర్ జంపీరావు, లైన్‌మన్ వెంకటేష్, విద్యుత్ సిబ్బంది హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. విద్యుత్ సరఫరా నిలిపివేశారు. మృతిచెందిన గేదెలకు పశు వైద్యాధికారి పంచనామా చేశారు. విద్యుత్ షాక్‌తో మృతి చెందిన గేదెలకు నష్టపరిహారం చెల్లించాలని రైతులు కోరుతున్నారు.

గార్ల: మండలంలోని రాంపురం గ్రామానికి చెందిన రైతు ఆర్.వీరారెడ్డికి చెందిన పాడి గేదె మంగళవారం గ్రామ సమీపంలో విద్యుదాఘాతానికి గురై మృతి చెందింది. రైతు తన గేదెను ఉదయాన్నే మేతకు వదిలాడు. గ్రామ సమీపంలోని చింతలకుంట వద్ద మర్రిచెట్టు కొమ్మ విద్యుత్ లైన్‌పై పడడంతో విద్యుత్ స్తంభం విరిగిపోయింది. గేదె మేత మేసుకుంటూ తెగిపడిన విద్యుత్ తీగలను తాకడంతో గేదె అక్కడికక్కడే మృతి చెందింది. గేదె విలువ రూ.70వేలు ఉంటుందని బాధిత రైతు పేర్కొన్నారు. విద్యుత్ అధికారులు మృతిచెందిన గేదెకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని రైతు డిమాండ్ చేశారు.

దంతాలపల్లి: మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామంలో గేదె విద్యుదాఘాతంతో మంగళవారం మృతి చెందింది. వివరాలు గ్రామానికి చెందిన వెలుమ వెంకన్నకు చెందిన గేదె మేతకు వెళ్లింది. ఓ రైతు పొలంలో బోరుబావికి ఏర్పాటు చేసిన విద్యుత్ వైరు ఫెయిలై ఉంది. గేదె మేస్తూ వైరుకు తగలడంతో షాక్‌కు గురై మృతి చెందింది. ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరాడు.

కిరాణషాపు దగ్ధం

నర్సింహులపేట: మండలంలోని బొజ్జన్నపేట గ్రామంలో ప్రమాదవశాత్తు పెట్రోల్ మంటలు లేచి కిరాణం షాపు దగ్ధమైంది. గ్రామస్తుల కథనం ప్రకారం.. బొజ్జన్నపేట గ్రామంలో కందుకూరి రాజు కిరాణం షాపు నడుపుతున్నాడు. మంగళవారం సాయంత్రం రాజు బయట నిలబడగా, షాపులో ఒక్కసారిగా ప్రమాదవశాత్తు పెట్రోల్ మంటలు పెద్ద ఎత్తున లేచాయి. అతని భార్య స్రవంతి బయిటికి వచ్చే లోగానే మంటలు అంటుకున్నాయి. రాజు అప్రమత్తమై ఆమెను మంటల్లో నుంచి బయటికి తీసుకువచ్చే సరికి ఆమె శరీరం ముందు భాగం కాలిపోయి తీవ్రగాయాలయ్యాయి. వెంటనే ఆమెను చికిత్స నిమిత్తం 108లో ఆసుపత్రికి తరలించారు. సుమారుగా రూ.3 లక్షల వరకు నష్టం జరిగినట్లు బాధితుడు తెలిపాడు.

గుడుంబా స్వాధీనం

మహబూబాబాద్ రూరల్/డోర్నకల్: మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని డోర్నకల్ మండలం వెన్నారం, రామకుంట తండాలోని గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించి కేసు నమోదు చేశామని ఎక్సైజ్ సీఐ జి.చిరంజీవి మంగళవారం తెలిపారు. రామకుంట తండా నుంచి వెన్నారం గ్రామానికి సారాయి రవాణా చేస్తున్న తేజావత్ దస్రు, తేజావత్ వంశీని అరెస్టు చేసి, వారి వద్ద నుంచి 20లీటర్ల గుడుంబా, ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్సై అశోక్, హెడ్ కానిస్టేబుళ్లు మధు, శ్రీనివాస్, శేఖర్ పాల్గొన్నారు.

ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

దోర్నకల్: డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలోని సిగ్నల్‌తండా చెందిన ఓ వ్యక్తి అప్పుల బాధతో మంగళవారం ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. డోర్నకల్ ఏఎస్సై కోటేశ్వర్‌రావు తెలిపిన వివరాల ప్రకారం.. సిగ్నల్ తండాకు చెందిన బానోతు బోజ్యా (40) ఆర్థిక ఇబ్బందులు, అప్పుల బాధతో మనస్తాపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో చీరతో ఫ్యానుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి భార్య, కుమారుడు ఉన్నారు. మృతుడి కుమారుడు దిలీప్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపాడు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

మహబూబాబాద్ రూరల్: చికిత్స పొందుతున్న వ్యక్తి మృతిచెందాడని మహబూబాబాద్ రూరల్ పోలీసుస్టేషన్ హెడ్ కానిస్టేబుల్ రాజగోపాల్ రెడ్డి మంగళవారం రాత్రి తెలిపారు. జిల్లాలోని గార్ల మండలం చిన్నకిష్టాపురం గ్రామానికి చెందిన కుంజ వెంకన్న (45) ఈనెల 1వ తేదీన కేసముద్రం మండలం పెనుగొండ గ్రామానికి వెళ్లి ద్విచక్రవాహనంపై తిరిగి వస్తున్నాడు. మున్సిపాలిటీ పరిధిలోని ఈదులపూసపల్లి గ్రామ శివారులో ద్విచక్రవాహనంపై నుంచి కిందపడగా తీవ్రగాయాలయ్యాయి. వైద్యం కోసం ఖమ్మంలో ఆసుపత్రికి తీసుకువెళ్లారు.చికిత్స పొందుతూ మృతిచెందాడు. కుమారుడు సంతోష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు.

బీజేపీ నాయకుల హర్షం


కొత్తగూడ: సంబురాల్లో పాల్గొన్న నాయకులు


గూడూరులో..

కొత్తగూడ: కేంద్రంలో ఎన్‌డీఏ కూటమి విజయం సాధించడంపై మండల కేంద్రంలో బీజేపీ కార్యకర్తలు బాణాసంచా కాల్చి సంబురాలు చేసుకున్నారు. ప్రతీ షాపునకు వెళ్లి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు యాదగిరి మురళి, నాయకులు జాడి సారయ్య, వాసం సారయ్య, మధు, సురేష్, రవి పాల్గొన్నారు.

గూడూరు: కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటుతో మంగళవారం పార్టీ శ్రేణులు సంబురాలు నిర్వహించారు. మండల అధ్యక్షుడు గుండెబోయిన మల్లేష్‌యాదవ్ ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి చిలుకూరి వెంకన్న, మండల నాయకులు ప్రధాన బస్టాండ్ సెంటర్‌లో బాణసంచా పేల్చి, స్వీట్లు పంచారు.

తొర్రూరు/దంతాలపల్లి: పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అత్యధిక సీట్లు సాధించడాన్ని హర్షిస్తూ మంగళవారం డివిజన్ కేంద్రంలో పార్టీ నాయకులు సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, అర్బన్ అధ్యక్షుడు పల్లె కుమార్, నాయకులు కొలుపుల శంకర్, రచ్చకుమార్, పులేందర్, రవిబాబులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

సాయుధ పోరాట దిక్సూచి నారాయణరెడ్డి

నెహ్రూసెంటర్: నాటి తెలంగాణ సాయుధ పోరాట దిక్సూచి మాజీ ఎంపీ రావి నారాయణరెడ్డి అని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథిరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో రావి నారాయణరెడ్డి జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి మంగళవారం నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ మున్సిపల్‌ఫ్లోర్ లీడర్ బి.అజయ్‌సారథిరెడ్డి, నాయకులు పెరుగుకుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, మామిండ్ల సాంబలక్ష్మీ, రవి, పాల్గొన్నారు.

శ్రీకాంత్‌రెడ్డి కృతజ్ఞతలు

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులుగా పోరిక బలరాంనాయక్ విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి మంగళవారం కృతజ్ఞతలు తెలిపారు.

నిధులు కేటాయించాలి

బయ్యారం: ఉపాధి హామీ పథకానికి కేంద్ర ప్రభుత్వం అధిక నిధులు విడుదల చేయాలని సంఘం మండల అధ్యక్షుడు రామగిరి భిక్షం మంగళవారం తెలిపారు.

విద్యార్థినికి సన్మానం

కేసముద్రం: ఇటీవల వెలువడిన పాలిసెట్ ఫలితాల్లో కేసముద్రంవిలేజ్‌లోని శ్రీవివేకవర్ధిని హైస్కూల్‌కు చెందిన కంది శివకుమార్ అనే విద్యార్థి 93వ ర్యాంకు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతంగౌడ్ తెలిపారు. ఈమేరకు విద్యార్థిని పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. ప్రిన్సిపాల్ నరేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.